# అభివృద్ధిపై గ్రామాల్లో చర్చ జరగాలి





కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

- ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల
- పార్టీలో పలువురి చేరిక

ధర్మపురి/ధర్మపురి రూరల్, నవంబర్ 11: ధర్మపురి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధితో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామాల్లో చర్చ జరగాలని, మ్యానిఫెస్టోను ప్రతి ఒక్కరికీ వివరించాలని బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఈశ్వర్ కార్యకర్తలకు సూచించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ధర్మపురి, బుగ్గారం, వెల్గటూర్ మండలాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీల నాయకులు, కార్యకర్తలు దాదా పు 300 మంది మంత్రి ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వెల్గటూర్ మండలం పాతగూడురుకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు పొనుగోటి యుగంధర్‌రావు తన అనుచరులు దాదాపు వంద మందితో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. కిషన్‌రావ్‌పేట గ్రామానికి చెందిన యువకులు దాదాపు వంద మంది మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు. బుగ్గారం మండలం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు జక్కుల లింగయ్య, ఉపాధ్యక్షుడు భారతపు రమేశ్ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది మున్నూరు కాపులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చాక జరిగిన అభివృద్ధి, గత కాంగ్రెస్ పాలనలో పడ్డ కష్టాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. ధర్మపురి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులయై పార్టీలో చేరామన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులున్నారు.




ధర్మపురి: ఓటరు కాళ్లు పట్టుకొని కారుగుర్తు కు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ కార్యకర్త



వెల్గటూర్: ఎండపల్లి మండలంలోని గుల్లకోటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు

# బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం

- కొప్పులను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ప్రభుత్వ పథకాలు వివరించి.. కారు గుర్తుకు ఓటెయ్యాలని విన్నపం



గొల్లపల్లి: దట్నూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మపురి/ ధర్మపురి రూరల్, నవంబర్ 11: పట్టణంలోని 2, 3, వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి ఈశ్వర్ కృషి వల్లే తొమ్మిదేళ్ల కాలంలో ధర్మపురి ఊహించని అభివృద్ధి సాధించిందన్నారు. టెంపుల్ సిటీ మరింత అభివృద్ధి సాధించాలంటే బీఆర్ఎస్ పార్టీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రచారంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ అరుణ, ఎంపీపీ చిట్టిబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు వేణు, అశోక్, యూనస్, అనంతుల విజయలక్ష్మి–లక్ష్మణ్, వొడ్నాల ఉమాలక్ష్మి–మల్లేశం, తరాల కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు అలీం, వసంత్, నాయకులు సంగి శేఖర్, ఇనుగంటి వెంకటేశ్వరరావు, భారతపు మంజుల–గుండయ్య, గడ్డం బాలరాజు, కాశెట్టి విజయ్, హరిబాబు, రవి పాల్గొన్నారు.

వెల్గటూర్, నవంబర్ 11: ఎండపల్లి మండలంలోని గుల్లకోటలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు చొప్పదండి బుచ్చిలింగం, ఉపాధ్యక్షుడు గౌరి చిరంజీవి, నాయకులు ముంజ మొగిలి, నారాయణ, సుంచు మల్లేశం, దామోదర్ తదితరులు ఉన్నారు.

గొల్లపల్లి, నవంబర్ 11: దట్నూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మాండ్లు, వైస్ చైర్మన్ లింగారెడ్డి, వైస్ ఎంపీపీ సత్తయ్య, సర్పంచులు పావని–నగేశ్, రవీందర్, ఎంపీటీసీలు అశోక్, మహబూబ్, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు అమ్జద్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, యూత్ అధ్యక్షుడు రవీందర్, నాయకులు రాజేందర్, రవి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి, నవంబర్ 11: పెగడపల్లి, లింగాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. మంతి ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



పెగడపల్లి: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

సారంగాపూర్, నవంబర్ 11: బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామానికి చెందిన కొల్లూరి రమేశ్ వారం రోజుల క్రితం గల్ఫ్‌లో మృతి చెందాడు. శనివారం బాధిత కుటుంబసభ్యులకు ఖర్చుల కోసం సర్పంచ్ గుడిసె శ్రీమతి–జితేందర్ యాదవ్ బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆడెపు సరోజన, మల్లేశం, రామగిరి రాజేశం, సింగిల్ విండో డైరెక్టర్ పూదూరి పోచన్న, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర ప్లే స్కూల్లో ముందస్తు దీపావళి

జగిత్యాల, నవంబర్ 11: జిల్లా కేంద్రంలోని రవీంద్ర ప్లే స్కూల్లో దీపావళి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 'క్రాకర్స్ వద్దు – పర్యావరణం ముద్దు' అనే నాటికను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్లే స్కూల్ నిర్వాహకుడు కే సుమన్ రావు, పాఠశాల డైరెక్టర్ బీ శ్రీధర్ రావు, బీ హరిచరణ్ రావు, జే మౌనిక, జే రాజు, కే కిషన్‌తో పాటు విద్యార్థులు, పోషకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిక



బీజేపీ మండల ఉపాధ్యక్షుడికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి రూరల్, నవంబర్ 11: పెద్దపల్లి మండలం అప్పన్నపేటకు చెందిన బీజేపీ మండల ఉపాధ్యక్షుడు, వార్డు సభ్యుడు వేల్పుల వెంకటేశ్ బీఆర్ఎస్‌లో చేరారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో శనివారం బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఇక్కడ ఎంపీటీసీ తోట నర్సమ్మ శ్రీనివాస్, నాయకులు మెండ కిరణ్, పిడుగు నరేందర్, కల్వాల నరేశ్, పుట్ట కార్తీక్‌యాదవ్ ఉన్నారు.

## స్వదేశానికి ఇన్‌స్పైర్ విజేత హర్షిత




మాట్లాడుతున్న హర్షిత

పెద్దపల్లి కమాన్, నవంబర్ 11 : 9వ జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ అవార్డుల పోటీల్లో సత్తా చాటి జిల్లా తరుపున అంతర్జాతీయ వైజ్ఞానిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని దాసరి హర్షిత ఆదివారం స్వదేశం చేరుకోనున్నట్లు డీఈవో డీ మాధవి తెలిపారు. రామగిరి మండలం చందనాపూర్ జడ్పీ స్కూల్‌కు చెందిన విద్యార్థిని హర్షిత (10వ తరగతి ) నవంబర్ 4 నుంచి 11వ తేదీ వరకు జపాన్ రాజధాని టోక్యో వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'సకూర' కార్యక్రమంలో కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ నుంచి అందిన ఆహ్వానం మేరకు పాల్గొన్నది, ఆదివారం తెల్లవారుజామున తిరిగి స్వదేశం రానునున్నట్లు పేర్కొన్నారు. పాన్‌లోని భారత రాయబార కార్యాలయంతో పాటు పలు విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక వారసత్వం కలిగిన 15కు పైగా ప్రదేశాలను తిలకించిన దాసరి హర్షితను, ప్రోత్సహించిన గైడ్ టీచర్ సంపత్‌కుమార్‌ను డీఈవో మాధవి, జిల్లా సైన్స్ అధికారి బీ రవినందన్‌రావు, హెడ్మాస్టర్ మేడి లక్ష్మి, ఉపాధ్యాయులు శనివారం అభినందించారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్

ముత్తారం నవంబర్ 11: బీఆర్ఎస్‌పాలనలోనే పల్లెలు అభివృద్ధి చెందాయని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. శనివారం మండలంలోని ఇప్పలపల్లి, సీతంపేట, ఖమ్మంపల్లి గ్రామాల్లో ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దని సూచించారు. అన్నివర్గాలకు మేలు చేస్తున్న బీఆర్ఎస్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే ఖమ్మంపల్లి మానేరు బ్రిడ్జి నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కాగా, ఇప్పలపల్లి, సీతంపేటలో సుమారు 50 మంది పుట్ట మధూకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతుపెద్ది కిషన్‌రెడ్డి, ఎంపీపీ జక్కుల ముత్తయ్య, జడ్పీటీసీ చెల్కల స్వర్ణలత అశోక్, వైస్ ఎంపీపీ సుధాడి రవీందర్‌రావు, మండల మహిళా అధ్యక్షురాలు పప్పు స్వరూప, సర్పంచ్‌లు ఉప్పు సుగుణా శ్రీనివాస్, ఎంపీటీసీ అల్లం తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షులు తాటి నగేశ్, కురాకుల సమ్మయ్య, దినేశ్, ఏఎంసీ డైరెక్టర్లు కురాకుల ఓదెలు, పప్పు చంద్రమౌళి, బొల్లంపల్లి రమేశ్ పాల్గొన్నారు.